01ATP16_01ATP16.qxd 16-11-2024 PM 10:22 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 17 నవంబర్ 2024 పేజీలు : 04

# మాదిగలది ధర్మ పోరాటం



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**అందుకే వర్గీకరణకు వన్-మెన్ కమిషన్ ఏర్పాటు**
**ఆత్మీయ సన్మాన సభలో ఎంఆర్‌పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ**

సంక్షేమ, రాజకీయ రంగాల్లో వర్గీకరణ జనాభా దమాషా ప్రకారం అమలు జరిగిందన్నారు. ఆ తర్వాత 2004 నవంబర్‌లో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణ చెల్లదు, కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు పరచాలని వర్గీకరణను రద్దు చేసిందన్నారు. రెండవ విడత

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త**

నగరంలోని లలిత కళా పరిషత్‌లో శనివారం మధ్యాహ్నం ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావం నుండి తాము చేసిన పోరాటల ఫలితంగానే ఆత్మ గౌవరం దక్కిందన్నారు. అలాగే మాదిగ ఉద్యోగుల కోసం పదోన్నతులలో రిజర్వేషన్‌ల కోసం ఉద్యమం చేసి ఎంఆర్‌ఫిఎస్ రెండవ విజయంగా సాధించుకున్నామన్నారు. అలాగే 1996లో జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ వేయించుకొని 1997లో మాదిగల మహా పాదయాత్రను తాను నారావారిపల్లి నుండి ప్రారంభిస్తే అందులో అనంతపురం జిల్లా నుండి డా.వై.కె.విశ్వనాథ్ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పాదయాత్రలో తన జీవితాన్ని ఏబిసిడి వర్గీకరణ సాధించే వరకు పోరాటంలో ముందు ఉంటానని శపథం చేసి యువసేనా పాదయాత్ర రూట్ కామెండర్‌గా పని చేసి ఇప్పటికీ అనేక పదవులు పొందారన్నారు. ఆ పదవులకు మందకృష్ణ బాటలో మొదటి తరం వారసుడుగా నిలిచారన్నారు. ఈ పాదయాత్రలో అనంతపురం జిల్లా యువసేనా అధ్యక్షులుగా డా.సామ్రాట్ కె.బి.మధు, విద్యార్థి నాయకులుగా వై.గంగాధర్ పాల్గొని జిల్లాకు కీర్తి తెచ్చారన్నారు. ఆ పాదయాత్ర హైదరాబాద్ వచ్చే లోపు ఏబీసీడీ వర్గీకరణ అమలుకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జీవో 68,69ను విడుదల చేసిందన్నారు. ఇది మూడవ విజయంగా సాధించుకున్నామన్నారు. ఆ తరువాత 1998లో తాను నిరాహార దీక్ష చేస్తే ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, ఆందోళనలు జరిగే క్రమంలో అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు మల్లయ్య, సి.ఎం.నరసింహులు ప్రాణాలైనా అర్పిస్తాం ఏబీసీడీ వర్గీకరణ సాధిస్తాం అంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారన్నారు. ఆ తరువాత తాడిపత్రి ఎంఆర్‌వో ఆఫీసు ముందు తెలబండ్ల రవి కిరోసిన్ పోసుకొని వర్గీకరణ కోసం ఆత్మ బలిదానం చేసుకున్నారన్నారు. అదే క్రమంలో పెద్దిరాజు, టైలర్ కంభగిరిస్వామి, శంకర్‌లు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడటంతో అదృష్టవశాత్తు బ్రతికారన్నారు. అప్పటికి ప్రభుత్వం దిగివచ్చి సంపూర్ణ వర్గీకరణకు రాష్ట్రపతి ఆమోదంతో 2000 నుండి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాల్గోవ విజయంగా సాధించుకున్నామన్నారు. అమలులో ఉన్న నాలుగు సంవత్సరాలలో మాదిగ ఉప కులాలకు 22,500 ఉద్యోగాలు అందుకున్నారన్నారు. అలాగే విద్య, ఉద్యమం మొదలు పెట్టి జస్టిస్ ఉషామెహర్ కమిషన్ వేయించుకొని సామాజిక న్యాయం కోసం గుండె జబ్బుల పిల్లల పోరాటం చేసి ఆరోగ్య శ్రీ పథకం సాధించడం, వికలాంగుల కోసం ఉద్యమం చేసి పెన్షన్లు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల కోసం పోరాటం చేసి పెన్షన్స్ సాధించడం, అలాగే ఆకలి కేకల పోరుబాట ఉద్యమ ం చేస్తే ప్రతి ఒక్కరికి బియ్యం పెంచే విధంగా ప్రభుత్వం ద్వారా సాధించుకున్నామన్నారు. అలాగే అనేక మంది కార్యకర్తలు వివిధ కేసుల్లో జైలుకెళ్లి తరువాత ప్రధాని నరేంద్రమోడి మాదిగల విశ్వరూప మహాసభకు వచ్చి వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చిన ప్రకారంగా కేంద్ర మంత్రి మండలి ఏర్పాటు చేసి, సుప్రీంకోర్టు ఏడు మంది న్యాయమూర్తుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే ఎస్సీ వర్గీకరణ అమలు పరచాలని 1-8-2024న తీర్పు ఇచ్చిందని, ఈ క్రమంలో ఏపి ముఖ్యమంత్రితో ఎంఆర్‌ఫిఎస్ బృందం కలిసి వర్గీకరణ వెంటనే అమలు పరచాలని, అంతవరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాల నియామకం చేపట్టకూడదని చెప్పిన వెంటనే ఒక అధ్యయన కమిటీ వేసి 30 రోజుల్లో జిల్లాల వారీగా వర్గీకరణ అమలు పరుస్తామని మాట ఇచ్చారన్నారు. వర్గీకరణ అమలు జరుగుతుందని అనుకుంటున్నామన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.కె.విశ్వనాథ్, జాతీయ నాయకులు డా.సామ్రాట్ మధు, ఎంఈఎఫ్ అదనపు ప్రధాన కార్యదర్శి బి.శంకర్, సాకే అమర్‌నాథ్, వై.గంగాధర్, గంగరాజు, విహెచ్‌పిఎస్ పెద్దన్న, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరి గంగాధర్‌లతో పాటు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.


సభకు హాజరైన ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు

# అనుసంధానంతో సీమకు మేలు...

**- శాసనసభలో కాలవ ఉద్ఘాటన..**


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం, నవంబర్ 16 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరువు రహిత ప్రాంతంగా మార్చుదానికి ఎంతగానో ఉపయోగపడే గోదావరి, కృష్ణ, పెన్నా నదుల అనుసంధాన ప్రతిపాదిత ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అసెంబ్లీలో శనివారం మధ్యాహ్నం ఆయన బడ్జెట్ పద్దులపై ప్రసంగించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ నదుల అనుసంధానం జరిగితే రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఎంతగానో లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా శతాబ్దాల కరువు చరిత్ర కలిగిన రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలన్న చంద్రబాబు సంకల్పం నెరవేరుతుందన్నారు. దీనికయ్యే వ్యవ భారాలను కేంద్ర ప్రభుత్వం భరించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. 75ఏళ్ల చరిత్ర కలిగిన తుంగభద్ర రిజర్వాయర్ ఇటీవల నీటితో కళకళ లాడిందన్నారు. దాదాపుగా 400వందల టిఎంసిల నీరు దిగువకు వెళ్లిందన్నారు. తుంగభద్ర రిజర్వాయర్ నీటటి ఉధృతికి 17వ నెంబర్ గేటు కొట్టుకుపోయిందన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్ నీటి ఉధృతి తగ్గేంత వరకు గేటును అమర్చలేమని స్పష్టంగా తేల్చిచెప్పారన్నారు. అయితే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో బాధ్యతతో తెల్లవారు జామునే రాష్ట్ర జలవనరుల శాఖ మంనరతి నిమ్మల రామానాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లను గేట్ల అమరిక కోసం అప్రమత్తం చేశారన్నారు. అత్యంత నైపుణ్యం, అపార అనుభవం ఉన్న కన్నయనాయుడు సలహాతో నీటి ఉధృతి ఉన్నప్పటికి ప్రత్యామ్నాయంగా స్టాప్‌లాక్‌గేట్‌ను అమర్చారని ఆయన తెలిపారు. గేటు అమరిక ద్వారా దాదాపఉ 30టిఎంసిల నీటిని ఆధా చేయగలిగామని తెలిపారు. తుంగభద్ర గేట్ల భవిష్యత్తుపై రైత్లో ఆందోళన నెలకొందని గుర్తు చేశారు. ఇటీవల నేషనల్ డ్యాం సేఫ్టీ ఆథారిటి ఛైర్మన్ బజాజ్ నేతృత్వంలో మూడు రాష్ట్రాలకు సంబంధించిన 8మంది నిపుణులు తుంగభద్ర డ్యాం 33గేట్లను మార్చాలని సిఫార్సు చేశారన్నారు. గేట్ల వయస్సు 45సంవత్సరాలకు మించచి ఉండకూడదని అప్పట్లో నిర్ధారించారన్నారు. అయితే వాటిని 75సంవత్సరాలుగా మ్చాలేదని పేర్కొన్నారు. టిబి డ్యాం 33కొత్త గేట్లను అమర్చడానికి 100కోట్లలోపే బడ్జెట్ ఉంటుందన్నారు. కర్ణాటక, ఏపీ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు వ్యయాన్ని భరించాల్సి ఉంటుందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా తుంగభద్ర డ్యాంను పరిగణించి 33గేట్లను మార్చాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం నుండి 1టిఎంసి నీటిని ఎత్తిపోసి ఉమ్మడి అనంతపురం జిల్లా, పెనుకొండ వరకు తీసుకురావడానికి దాదాపు రూ.20కోట్లు ఖర్చు అవుతుందని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తుంగభద్ర రిజర్వాయర్ నుండి దశాబ్దాల కాలంగా రాయలసీమకు నీటిని తీసుకొస్తున్నామన్నారు. తుంగభద్ర హెచ్చెల్సీ, ఎల్ఎల్సీ పెండింగ్‌లో ఉన్న ఆధునికీకరణ పనులను పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుంగభద్ర బోర్డు ప్రతిపాదించిన నిధులను విడుదల చేసి సకాలంలో పనులన్నీ పూర్తి అయ్యేలా చూడాలని, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు నుండి తుంగభద్ర ఎగువ కాలవ ఆధునికీకరణ పనులకు సుమారు రూ.600కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనా ఉందన్నారు. సదరు నిధులను కూడా వెంటనే మంజూరు చేసి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు ప్రభుత్వానికి సూచన చేశారు.

**వైసీపీ ప్రభుత్వంలలో సాగు, తాగు నీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన జగన్.**

వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగు, త్రాగు నీటి ప్రాజెక్టులను జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశాడని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విమర్శించారు. నిర్వీర్యమైన నీటి పారుదల ప్రాజెక్టులకు పునరుజ్జీవం కలిగేలా ఉన్న జలవనరుల శాఖ మంత్రి ప్రవేశ పెట్టిన ప్రతిపాదనలను ఆయన సమర్థించారు. రూ.16వేల కోట్ల నిధులతో రానున్న నాలుగు నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా నీటటి పారుదల రంగం కళకళ లాడుతుందని ఆయన తెలిపారు. 2014-19టిడిపి ఐదేళ్ల ప్రభుత్వం రూ.7లక్షల కోట్లను ప్రభుత్వ పక్షాన ఖర్చు చేస్తే, అందులో రూ.65వేల కోట్లను సాగునీటటి రంగం కోసం ఖర్చు చేసి అనేక ప్రాజెక్టులను పూర్తి చేసిందన్నారు. అత్యంత కరువు పీడిత రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచి రూ.12,441కోట్లు వెచ్చించిన ఘనత అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 2019-24లో వైసీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం కేవలం రూ.2011కోట్లు ఖర్చు చేయడం సిగ్గుచేటన్నారు. గత ఐదేళ్ల వైసీపీ రాయలసీమ ప్రాజెక్టులను పూర్తిగా అంధకారంలోకి నెట్టివేసిందన్నారు. రాయలసీమ ప్రాజెక్టులో ఎటువంటి అభివృద్ధి, పురోగతి లేకుండా చేసి వాటిని అత్యంత వివాదాస్పదంగా జగన్‌మోహన్‌రెడ్డి మార్చాడని కాలవ ఆరోపించారు. అప్పట్లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి, బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు మిగులు జలాల అధారిత ప్రాజెక్టులకు నీటి కేటాయింపులను కోరబోమని రాసిన లేఖ ఉమ్మడి రాయలసీమ మిగుల జలాల ఆధారిత ప్రాజెక్టులకు మరణ శాసనం లాంటిందన్నారు. తరువాత గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం పేరుతో రూ.63వేల కోట్లతో ప్రాజెక్టులను పూర్తిచేస్తానని నమ్మబలికి నిధులు ఇవ్వకుండా రాయలసీమ భవిష్యత్తును నాశనం చేశాడన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలోనే రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి అవుతాయనే ఆశలు ప్రజల్లో మళ్లీ చిగురించాయని ఆయన తెలిపారు.

# ర్యాగింగ్‌కు బిటెక్ విద్యార్థి బలి

- పుట్టపర్తి సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో ఘటన
- చికిత్స పొందుతూ విద్యార్థి మృతి
- మృతదేహంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా


మృతి చెందిన విద్యార్థి


ప్రేమ సాయి ఫైల్ ఫోటో

**హిందూపురం టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త**

పుట్టపర్తిలోని సంస్క ృతి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతున్న ప్రేమ సాయి 20 ర్యాగింగ్ కు బలయ్యాడు ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి హిందూపురం పట్టణానికి చెందిన ప్రేమ సాయి పుట్టపర్తి లోని సంస్క ృతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు ప్రేమ సాయికి కుడి చేతికి దెబ్బ తగిలింది ఈ క్రమంలో కళాశాలలో తోటి విద్యార్థులు ప్రేమ సాయిని హేళన చేసి మాట్లాడగా దానికి ప్రేమ సాయి ఇలా మాట్లాడకండి అంటూ వారించాడు ఆ విద్యార్థులు అలాగే హేళన చేసి మాట్లాడుతుండడంతో ప్రేమ సాయి ప్రిన్సిపల్కు ఫిర్యాదు చేశాడు ఈ క్రమంలో మాపై ప్రిన్సిపల్కు ఫిర్యాదు చేస్తావా అంటూ ముగ్గురు విద్యార్థులు ప్రేమ సాయిని కొట్టారు ఇరువురి మధ్య మరోసారి వాగ్వివాదం జరగడంతో రెండు రోజుల క్రితం ముగ్గురు విద్యార్థులు కలిసి ప్రేమ సాయిని దారుణంగా చితకబాదారు ఈ క్రమంలో ప్రిన్సిపాల్ కు వెళ్లి చెప్పగా నువ్వు హాస్టల్ కి వెళ్లి విశ్రాంతి తీసుకో అంటూ ప్రిన్సిపల్ సలహా ఇచ్చి పంపించేశాడు అయితే మూగదెబ్బలకు గురైన ప్రేమ సాయి నొప్పిని భరించలేక హిందూపురంలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చేశాడు తల్లిదండ్రులు ఏమైందని ప్రేమ సాయిని ప్రశ్నించగా నాకు తలనొప్పిగా ఉందంటూ సమాధానం ఇచ్చాడు తల్లిదండ్రులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుడు దెబ్బలు తగిలాయి అంటూ చెప్పడంతో ప్రేమ సాయి అసలు విషయం బయటపెట్టాడు ఈ క్రమంలో చికిత్స పొందుతూ ప్రేమ సాయి మృతి శుక్రవారం మృతి చెందాడు అయితే విద్యార్థులు కొట్టిన దెబ్బలకే తమ కుమారుడు మృతి చెందాడు అని విద్యార్థి తల్లిదండ్రులు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం మృతదేహంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్నా నిర్వహించారు అనంతరం ప్రేమ సాయి తల్లిదండ్రులు ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే కళాశాలలో గొడవ జరిగిందని వారు ఆపి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదని మా కుమారుడి మృతికి కళాశాల యజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని ఆరోపిస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలి అంటే కళాశాలపై వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు బాబావలి ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద మృతదేహంతో ధర్నా నిర్వహించారు.

# మార్చిలోగా అన్ని గ్రామాలకు త్రాగునీరందించాలి

**- వేసవిలో తాగునీటి సమస్య ఎక్కడా రానివ్వద్దు - ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**


మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

మార్చిలోగా రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీరందే విధంగా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శనివారం అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ పర్యాటక శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో తాగునీరు, పర్యటకంగా చేపట్టాల్సిన అంశాల గురించి చర్చించారు. రాప్తాడు నియోజకవర్గంనకు తాగునీటి అవసరాలకు పిఏబిఆర్ నుంచి అనంతపురం వరకు వేస్తున్న పైప్‌లైన్ పనులు మధ్యలోనే ఆగిపోవడంపై ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొస్తామన్నారు. దీంతోపాటు పైప్‌లైన్ దెబ్బతిన్నవి, అలాగే ఎక్కడైనా కొత్తలైన్లు వేయాల్సిన వాటిని గుర్తించి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో అన్ని చోట్ల కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని, ఓవర్ హెడ్ ట్యాంక్ ్‌లలో నీరు ఉండాలన్నారు. వీటితోపాటు కొత్తగా చేపట్టబోయే కొన్ని కార్యక్రమాల గురించి వివరించారు. ఇప్పటికే వీటికి సంబంధించి ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడ, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తున్నట్టు చెప్పారు. బుక్కరాయసముద్రం సిపిడబ్ల్యూఎస్ పథకం పునరుద్దరణ పనుల గురించి ప్రదానంగా చర్చించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కట్ట మరమ్మత్తులు అలాగే కెనాల్ నుంచి ట్యాంక్ వరకు ఉన్న 2 పైప్‌లైన్లు వంటి పనులపై ఆరా తీశారు. రామగిరి,కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలోని అన్ని గ్రామాలకు తాగునీటి అవసరాలకు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి సిడబ్ల్యూఎస్ పథకం నిర్మాణానికి 180.00 కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేసినట్టు వివరించారు. జాతీయ రహదారి పక్కన పైప్‌లైన్‌నిర్మాణాలకు, అలాగే పంపనూరు అటవీ ప్రాంతంలో పైప్‌లైన్ నిర్మాణాలకు కావాల్సిన అనుమతుల అంశాల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అనుమతులు తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన పనులను మళ్లీ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే పరిటాల సునీత సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యాటక అభివృద్ధి చేయాల్సిన అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించారు.

# లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలి


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 16 ప్రభాతవార్త**

హౌస్ టు హౌస్ జియో కో ఆర్డినేట్స్ అప్‌డేట్స్, ఎన్‌పిసిఐ లింక్, సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టరన వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి హౌస్ టు హౌస్ జియో కో ఆర్డినేట్స్ అప్‌డేట్స్, ఎన్‌పిసిఐ లింక్, సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తదితర అంశాలపై డిపిఒ, ఎల్‌డిఒలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఒలతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హౌస్ టు హౌస్ జియో కో ఆర్డినేట్స్ అప్‌డేట్స్‌కు సంబంధించి ప్రతి ఇంటికి సచివాలయం ఉద్యోగులు వెళ్లాలని, జియో కో ఆర్డినేట్స్ అప్‌డేట్స్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 65.46 శాతం జియో కో ఆర్డినేట్స్ అప్‌డేట్స్ పూర్తి చేయడం జరిగిందన పెండింగ్ వున్న 34 శాతాన్ని మూడు రోజుల్లోగా వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఎన్‌పిసిఐ లింక్‌కు సంబంధించి బ్యాంక్ అకౌంట్‌కి ఆధార్ లింక్, ఈకెవైసి ప్రక్రియను ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ది పొందేందుకు 18 సంవత్సరాల నుండి ఎన్‌పిసిఐ లింక్ చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు జిల్లాలో 75.69 శాతం ఎన్‌పిసిఐ లింక్ పూర్తి కాగా ఇంకా 24.31 శాతం పెండింగ్ వుందని మూడు రోజుల్లోగా పూర్తిగా లబ్దిదారుని ఇంటి వద్దకు వెళ్లి పెండింగ్‌ను పూర్తి చేసేలా వెల్ఫేర్ అసిస్టెంట్స్‌తో పనిచేయించాలని ఆదేశించారు.

సచివాలయం ఉద్యోగులు బయోమెట్రిక్ హాజరుకు సంబంధించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం 100 శాతం బయోమెట్రిక్ హాజరు వేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వుండకుండా చూసుకోవాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డిపిఒ నాగరాజునాయుడు, డిఎల్‌డిఒలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగం కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో శనివారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డిఎస్సీ (ఎస్‌జిటి అండ్ స్కూల్ అసిస్టెంట్) పరీక్షల కొరకు ఉచిత శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. డిఎస్సీ కోసం నిరుద్యోగ యువత కోసం ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల హామీ అమలులో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డిఎస్సీ పైన తొలి సంతకం పెట్టడం జరిగిందని తెలిపారు. యువతకు ఉద్యోగం కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా క లెక్టర్ మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్, అనంతపురం తరపున మెగా డియస్సీ, యస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ ఉచిత శిక్షణ కార్యక్రమం బిసి స్టడీ సిర్కల్‌లో శనివారం ప్రారంభించడం జరిగిందన్నారు. శిక్షణా కాలము రెండు నెలలపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు మొత్తం 200 మందికి అనుమతి ఇవ్వడం జరిగిందని, వీరితోపాటు ఈడబ్ల్యూఎస్ కోటా కలిగిన వారికి కూడా అదనంగా 20 మందికి శిక్షణకు అనుమతి ఇవ్వడం జరిగిందని మొత్తం 220 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా అధికారులు, బిసి సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ, కలెక్టర్ వినోద్‌కుమార్

# తాడిపత్రి రూపురేఖలు మారుస్తా

**- విగ్రహాల ఏర్పాటుకు స్థలాలను పరిశీలించిన జెసి.**


స్థలాలను పరిశీలిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వున్న సర్కిల్‌లో దాదాపు 20 అడుగుల శివుని విగ్రహం ఏర్పాటు చేయడానికి తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సంకల్పించారు. శివుని విగ్రహం తయారు చేయడానికి రాజమండ్రికి చెందిన ప్రముఖ శిల్పి నరేంద్రకు పనులు అప్పగించారు. 20 లక్షల రూపాయల సొంత ఖర్చుతో శివుని విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చుక్కలూరురోడ్డు పెట్రోల్‌బంక్ సర్కిల్‌లో గ్రానైట్ కార్మికుని విగ్రహం, నంద్యాలరోడ్డు, సజ్జలదిన్నె పాతబ్రిడ్జి సర్కిల్‌లో మూడు రకాల మతాల (హిందూ, ముస్లిం, క్రైస్తవ) సింబల్స్ కడప రోడ్డులో ఐశ్వర్య విల్లాస్ సర్కిల్‌లో పచ్చదనం కనిపించే సిబంల్స్, వివిధ రకాల విగ్రహాలు ఏర్పాటు చేయాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి నిర్ణయించారు. ఈ పనులు విడతల వారిగా ప్రారంభం అవుతాయని శివుని విగ్రహానికి 20 లక్షలు, గ్రానైట్ కార్మికుని విగ్రహానికి 16 లక్షలు, మూడు మతాల సింబల్స్‌కు దాదాపు 18 లక్షలు, పచ్చనం కనిపించే సింబల్స్‌కు దాదాపు 16 లక్షల రూపాయలు మొత్తం 70 లక్షల రూపాయలు తన సొంత ఖర్చుతో జె.సి ప్రభాకర్‌రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు.

# వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే



**శింగనమల, నవంబర్ 16 ప్రభాతవార్త**

నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులతో ఫోన్ ద్వారా పలు గ్రామాల్లో సమీక్ష చేశారు. పలుగ్రామాల్లో రైతులు పండిస్తున్న పంట చేతికొచ్చే సమయంలో వర్షం వచ్చి పంట నష్టం జరిగింది. ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. అలాగే పంట వంగడాలు వంగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని వ్యవసాయ అధికారులు నష్టం జరిగిన ప్రతి రైతు పేరును నమోదు చేసి పంట నష్ట అంచనా వేసి నివేదికలు పంపాలని అధికారులను ఆమె ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులను అన్ని విధాలా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

02ATP27_02ATP27.qxd 16-11-2024 PM 10:28 Page 1



## ఎస్‌కెయూ ఎన్ఎస్ఎస్ కంటింజెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ శ్రీధర్‌ను అభినందించిన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త:**


ఎంపి అంబికా లక్ష్మీనారాయణతో సర్టిఫికేట్ తీసుకుంటున్న డాక్టర్ శ్రీధర్

అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందాన్ని గుజరాత్ రాష్ట్రం పాటన్‌లో ఉన్న హేమచంద్రాచార్య ఉత్తర గుజరాత్ విశ్వవిద్యాలయంలో ఏడు రోజులు పాటు జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని అక్కడ అనేక కార్యక్రమాల్లో(వర్క్‌షాప్స్, శ్యాండ్ ఆర్ట్, ఫోటోగ్రఫీ, గర్భానృత్యం, కరాటే, యోగ)వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌తో సమైక్యంగా కలిసి


ఎన్ఎస్ఎస్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కమల్‌కుమార్‌తో సర్టిఫికెట్ అందుకుంటున్న డాక్టర్ కొనంకి శ్రీధర్

కార్యక్రమంల్లో పాల్గొని విజయవంతంగా వచ్చిన బృందాన్ని మరియు కంటింజెంట్ ఇన్‌చార్జ్ అయిన ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ కొనంకి శ్రీధర్‌ని అభినందించారు. అనంతరం ఎంపి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, వాలంటీర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

### గ్రంథాలయాధికారి వన్నూరుస్వామి.

**కణేకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త:**


గ్రంథాలయంలో 57వ వారోత్సవలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా మూడవ రోజు శనివారం గ్రంథాలయ ఉద్యమంలలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్. రంగనాథ్న్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం వారి చిత్రపటాలకు గ్రంథాలయ అధికారి వన్నూరుస్వామి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు చేసిన సేవలు కొనియాడారు. గ్రంథాలయ ఉద్యమానికి చేసిన సేవలు గురించి వివరించారు. అలాగే విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకొని అభివృద్ధి పథంలో నడవాలనికోరారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయాధికారి వన్నూరుస్వామి, విద్యార్థిని,విద్యార్థులు, గ్రంథాలయపాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## భక్తుల నిరాజనాలు అందుకుంటున్న అంజన్న

**డి.హీరేహాళ్, నవంబర్ 16 ప్రభాతవార్త:**



కార్తీక మాసం సందర్భంగా ఆంజినేయస్వామి భక్తుల చేత నిరాజనాలు అందుకున్నారు. కార్తీక శనివారం డి.హీరేహాళ్ మండలం మురడి గ్రామంలో ప్రసిద్ది చెందిన ఆంజినేయ స్వామికి భక్తులు ప్రత్యేక కార్తీక పూజలు నిర్వహించారు. వేకువ జామునే ప్రధాన అర్చకులు రామాంజినేయులు మరో అర్చకులు పవన్‌తో కలిసి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవతో స్వామి వారి పూజలు ప్రారంభించారు. స్వామివారికి పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. భక్తులు స్వామివారి ఆలయ ప్రాంగణంలో కార్తీక జ్యోతులు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రదక్షిణలు అనంతరం ఆంజనీపుత్రుడికి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి కార్తీక మాసం పూజల్లో జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు సరిహద్దులో ఉన్న కర్ణాటక బళ్లారి, గంగావతి, విజయనగరం, చిత్రదుర్గం జిల్లాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నవితరణ

**రాయదుర్గం, నవంబర్ 16 ప్రభాతవార్త:**


అన్నవితరణ చేస్తున్న చెన్నమల్లప్ప కుటుంబ సభ్యులు.

కార్తీక మాసం సందర్భంగా గుమ్మఘట్ట మాజీ డీలర్ చెన్నమల్లప్ప వారి సహకారంతో శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణ శివారుప్రాంతంలో ఉన్న శ్రీరామకృష్ణ వృద్ధాశ్రమంలో శనివారం అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూష మాట్లాడుతూ కార్తీకమాసం సందర్గాన్ని ఆకలి తీర్చే ఓ పుణ్యకార్యక్రమం అవ్వాలని వారు మమ్మల్ని సంప్రదించి ఈ గొప్ప కార్యక్రమానికి సహకరించినందుకు ప్రతిఒక్కరు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే మీరు కూడా ఇలాంటి బహుగొప్ప కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మఘట్ట మాజీ డీలర్ చెన్నమల్లప్ప కుటుంబ సభ్యులు, శ్రీరామ్ ఫౌండేషన్ టిం సభ్యులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన టిడిపి నాయకులు

**కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త:**

మండలంలోని తూర్పు కోడిపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కావలి లక్ష్మన్న కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నవంబర్ 15శుక్రవారం రోజున తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకుడు మొరేపల్లి మల్లికార్జున శనివారం అక్కడికి చేరుకొని లక్ష్మన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాంజినేయులు, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

## నేడు హలుకూరులో వాల్మీకి జయంతి వేడుకలు

**అమరాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త :** మండలంలోని హలుకూరు గ్రామంలో వాల్మీకిమహర్షి జయంతి వేడుకలను ఆదివారం ఏర్పాటు చేసినట్లు వాల్మీకి కుటుంబసభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి విగ్రహానికి విశేష పూజలను నిర్వహించడంతో పాటు హారతి ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## రామ్మూర్తి మరణం అత్యంత బాధాకరం..

**రాయదుర్గం, నవంబర్ 16 ప్రభాతవార్త:**


ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి మరణం అత్యంత బాధాకరమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయనను కోల్పోయిన బాధ నుంచి వారి కుటుంబం త్వరగా తేలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని కాలవ శ్రీనివాసులు తెలిపారు.

## స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కై పార్లమెంట్లో గళం

### ఎంపి అంబికా లక్ష్మీనారాయణను కలిసిన బిఎం నాదేఅలీ(నాదల్)

**రాయదుర్గం, నవంబర్ 16 ప్రభాతవార్త:**


ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందిస్తున్న బిఎం.నాదేఅలీ(నాదల్)

అనంతపురం జిల్లాలోని అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతమైన రాయదుర్గం నియోజకవర్గమని, ఇక్కడ భారీ విద్యుత్ గాలి మరలు, భారీ పరిశ్రమలు స్థాపించడానికి, రిజర్వాయర్లు, గనులు అందుబాటులో ఉన్నవి కనుక ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ సాధన కమిటి డి.హీరేహాళ్ మండలంలోని స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై ప్రయత్నిస్తున్నమని, జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మా వంతు అన్ని రకములుగా నాయకులను గెలిపించుటకు కృషి చేశామని స్టీల్‌ప్లాంట్ సాధన కమిటి అధ్యక్షులు బిఎం. నాదేఅలీ(నాదల్) అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణకు తెలియజేశారు. శనివారం అనంతపురంలో బిఎం నాదేఅలీ ఎంపి అంబికా లక్ష్మీనారాయణను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల వరద ఇస్తుందన్నారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు కృషితో గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్ పవర్, కార్ల తయారీ పరిశ్రమ, నీ పాన్ స్టీల్ వంటటి పెట్టుబడులతో రాష్ట్రం భారీ అభివృద్ధి జరుగుతోందని, తమ రాయదుర్గం నియోజకవర్గంకు ఇటువంటి భారీ పారిశ్రమలు ఏర్పాటుచేసి వేలాది మందికి యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించాలని, నియోజకవర్గాన్ని మెకానిజం అభివృద్ధి చెందించాలని,రైల్వే, బెంగళూరు జాతీయ రహదారి ఉన్నదని, ఉంతకల్లు రిజర్వాయర్ ద్వారా ఓబుళాపురం గనులతో భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి పార్లమెంట్‌లో ప్రస్తావన చెయ్యాలని ఆయన తెలిపారు. ఇందుకు స్పందించిన పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంటులో ప్రస్తావిస్తామని, కేంద్ర మంత్రులతో, నారా లోకేష్‌తో చర్చిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## అంబరానంటిన గౌరీ మాత ఉత్సవ సంబరాలు

**డి.హీరేహాళ్, నవంబర్ 16 ప్రభాతవార్త:**



గజగౌరీ మాత ప్రత్యేక ఉత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. పల్లెల్లో మత సామరస్యాల కతీతంగా గజగౌరీ మాతకు ప్రత్యేక పూజలు జరుపుతూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు. శనివారం కార్తీక మాసం సందర్భంగా గజ గౌరీ మాత మహిళా భక్తుల కళాశాలు మోస్తూ హారతులు ఇచ్చారు. గౌరీ మాత పూజలను పురస్కరించుకొని వేకువ జామునే మహిళ భక్తులు, ప్రత్యేక అలంకరణలో గౌరమ్మ బిడ్డలు భక్తిశ్రద్దలతో గజగౌరీమాతను ఈశ్వర ఆలయంలో అమ్మవారి విగ్రహమును కూర్చొబెట్టి ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ నేపథ్యంలో డి.హీరేహాళ్ మండలంలోని డిహీరేహాళ్, మలపనగుడి, మదేనహళ్లి, ఓబుళాపురం, సోమలాపురం, గొడిశెలపల్లి, మురడి, నాగలాపురం తదితర గ్రామాలల్లో భక్తులు, ప్రజలు గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపులు నిర్వహించి అనంతరం మొక్కులు తీర్చుకున్నారు.

**మహాలక్ష్మి ఆలయంలో భక్తుల సందడి :** కార్తీక శనివారం సందర్భంగా ఓబుళాపురం గ్రామ సమీపంలో వెలసిన నిత్యాన్నదాన మహాలక్ష్మమ్మ ఆశ్రమ ఆలయంలో ఆశ్రమాధిపతి రఘుస్వామిఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించారు. పుష్పాభిషేకం, కుంకుమార్చన, గోపూజ తదితర పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. సరిహద్దున ఉన్న కర్ణాటక ప్రాంతంలోని బళ్లారి, హలకుంది,మించేరి,విఠలాపురం తదితర గ్రామాల భక్తులతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారి పూజల్లో పాల్గొని అమ్మవారికి పారాయణం చేశారు. ఆయా గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఈ పూజల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం.

### మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్

**రాయదుర్గం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త:**


కాశీపురం గ్రామంలో డ్రైనేజీలలో పైరిత్రంను పిచికారి చేయిస్తున్న మలేరియా సబ్ యునిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్

పరిసరాల పరిశుభ్రతతోనే చాలా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని కాశీపురం గ్రామంలో దోమల నివారణకు ఆబెట్‌ను మరియు ఇళ్లలో పైరిత్రంను ఫిచికారి చేశారు. అనంతరం దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు న్యుమోనియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరం ఉన్న వారికి గుర్తించి రక్తపూతలను తీసుకోవడం జరిగిందిన్నారు. తొట్టెలో, డ్రమ్ముల్లో దోమల లార్వా గుర్తించి ఆ నీటిని పారాబోయించడం జరిగిందన్నారు. వారానికి ఒకసారి నీటి నిల్వలు లేకుండా ప్రతి ఒక్కరూ విధిగా డ్రైడే పాటించాలని, అప్పుడే దోమల నుండి రక్షణ పొందవచ్చునని తలలియజేశారు, ఇంటి పరిసరాలలో వాడి పడేసిన కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ గ్లాస్‌లు, టైర్లు లేకుడా చూసుకోవాలని తెలిపారు. దోమ తెరలు వాడాలని, సాయంత్రం వేపాకు పోగ వేసుకోవాలని, ఇంటి కిటికీలకు మెష్ బిగించేకోవాలని తలియజేశారు. బట్టలు ఉతికిన నీరు రోడ్డు మీద వేయకుండా ప్రతి ఒక్కరూ సోక్ పిట్ తీసుకోవవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు అచ్చుమ్మ, నరసింహ, ఎమ్ ఎల్ హెచ్ పీ యోచన్, సెక్రటరీ అశోక్, ఆశా కార్యకర్త శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం నిర్మాణానికి భుమి పూజ..

**రాయదుర్గం, నవంబర్ 16 ప్రభాతవార్త:**

పట్టణంలోని 22 వార్డులో వెలిసిన శ్రీ మైలారి లింగేశ్వరస్వామి దేవస్థానం పునః నిర్మాణం కోసం నేడు ఆదివారం ఉదయం భూమి పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి వారు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా వెలిసిన మైలారి లింగేశ్వరస్వామి ఆలయం స్థలంలోనే నూతన దేవాలయాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేసినట్లు, లక్షలాది రూపాయలతో ఆలయ నిర్మాణం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఆదివారం అంబెద్కర్ నగర్ ఫస్ట్ క్రాస్ నందు ఉదయం 9 గంటలకు భూమి పూజ చేయనున్నట్లు వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి భక్తాదులు హాజరు కావలసిందిగా వారు కోరారు.

## తిరుమలకు పాదయాత్ర బృందం

**హిందూపురం, నవంబర్ 16 ప్రభాతవార్త**


తిరుమలకు పాదయాత్రగా వెళుతున్న బృందం

పట్టణం నుండి శనివారం పాదయాత్ర బృందం తిరుమలకు బయలుదేరి వెళ్ళింది పట్టణంలోని బాలాజీ నగర్ లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పాదయాత్ర బంధం కన్వీనర్ పురుషోత్తం రెడ్డి కిష్టప్ప ఆధ్వర్యంలో తిరుమలకు బయలుదేరి వెళ్లారు ఆలయ అర్చకుడు కమిటీ సభ్యులు పాదయాత్ర బృందం సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు అనంతరం పాదయాత్ర ప్రారంభించారు తొలివిడతగా 550 మంది పాదయాత్రగా తిరుమలకు వెళ్లారు

## ఆర్డిటి ఆధ్వర్యంలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు

### - బాలలు మన జాతీయ సంపద కాపాడవలసిన బాధ్యత అందరిది

**శెట్టూరు, నవంబర్ 16 ప్రభాతవార్త**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డిటి, మహిళా అభివృద్ధి ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు మానవహారంగా ఏర్పడి బాలల పరిరక్షణ అందరి బాధ్యత అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం ఆర్‌డిటి రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు, మండల విద్యాధికారి శ్రీధర్, మండల వైద్యాధికారి తరుననాయి, ఎస్ఐ రాంభూపాల్ విచ్చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. బాలల మన జాతీయ సంపద వారిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది అలాగే బాలలు కూడా తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకుని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ అత్యున్నత స్థాయికి ఎదగాలని తెలుపుతూ రొళ్ల మండలాన్ని బాల్య వివాహాలు లేని మండలంగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ లలిత, ప్రధానోపాధ్యాయులు ఫిరోజఖాన్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు ఆర్‌డిటి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఏరియా టీం లీడర్ సుశీల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధ, వైద్య సిబ్బంది సరోజ, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**కంబదూరు, నవంబర్ 16 ప్రభాతవార్త**


స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న దృశ్యం

మండల కేంద్రంలోని పాత పెట్రోల్ బంక్ సమీపంలో ఓ వ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తుండగా దాడి చేసి అతని వద్ద నుంచి 96 మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ సునీల్‌కుమార్ శనివారం మీడియాకు తెలిపారు. ఈ మేరకు అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ దాడుల్లో ఎ క్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు హెడ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుల్ నాగరాజు పాల్గొన్నారు.

## కైరేవు గ్రామ దేవత మారెమ్మ దేవాలయం అభివృద్ధి కొరకు రూ.25వేలు విరాళం

**శెట్టూరు, నవంబర్ 16 ప్రభాతవార్త**


విరాళం అందజేస్తున్న దృశ్యం

శెట్టూరు మండలం కైరేవు గ్రామంలో గ్రామ దేవత శ్రీమారెమ్మ దేవి విగ్రహ, ధ్వజ, శిఖర కలశ ప్రతిష్టకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి రూ.25వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్బంగా వారికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ సర్పంచు మదిరి గోర్ల గంగాధర్, గాజుల మనోహర్, తలారి తిమ్మరాజు, కురుబ హనుమంతరాయుడు, పాముల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఎం01 : మాట్లాడుతున్న తెలుగు ఉపాధ్యాయులు రవికుమార్

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

బ్రహ్మసముద్రం, నవంబర్ 16 ప్రభాతవార్త

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బ్రహ్మసముద్రం శాఖ గ్రంథాలయంలో ఈ నెల 16 (శనివారం) గ్రంథాలయ అధికారి బి.ఎర్రిస్వామి ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకట రమణయ్య, డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగు ఉపాధ్యాయులు రవికుమార్ పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సంరద్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. గ్రంథాలయ ఉద్యమకారులు గ్రంథాలయాలను స్థాపించడం కొరకు వాటిని అభివృద్ధి వైపు నడిపించే ప్రయత్నంలో వారి వ్యక్తిగత ఆస్తులు సైతం పౌర గ్రంతాలయం కోసం ఖర్చు చేసిన మహానీయులని వారి త్యాగాలు పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలోగ్రంథాలయ అధికారి, సచివాలయ ఉద్యోగి వెల్ఫేర్ అసిస్టెంట్ రవితేజ, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు బసవరాజు, ఆనద్, మహేష్, ప్రకాష్, కెంచప్ప పాల్గొన్నారు.

## స్టోర్ బియ్యం పట్టివేత... అర్థరాత్రి వరకు గాలింపు

**కణేకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త:**


పట్టుబడిన బియ్యం లారీని చూపుతున్న అధికారులు

మండల కేంద్రంలోని రామ్‌నగర్‌లో బసవరాజు కుమారుడు గవిరాజు అను వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచిన 130క్వింటాళ్లస్టోర్ బియ్యంను విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిబ్బందితో ఆకస్మికంగా ఇంటిలో సోదాలు నిర్వహించి స్టోర్ బియ్యాన్ని సీజ్ చేశారు. గ్రూపులుగా విడిపోయి స్టోర్ బియ్యాన్ని ప్రజల వద్ద నుండి 16రూపాయలు కొని తన ఇంటిలోనే నిల్వ ఉంచుకొని రాత్రి సమయాలలో కర్ణాటకకు తరలిస్తున్నట్లు శుక్రవారం రాత్రి 11గంటల వరకు లెక్కింపు ఇది జెసి గోడౌన్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

## ఆస్మా అలర్జీ మందులు పంపిణీ

**హిందూపురం, నవంబర్ 16 ప్రభాతవార్త**


శిబిరంలో మాట్లాడుతున్న ఆనంద్ మార్గ్ స్వామీజీ

పట్టణంలోని విద్యారణ్య ఆవాస్ ఆవరణంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శనివారం ఆనంద్ మార్గ్, వివేకానంద యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆస్మా అలర్జీ మందులు పంపిణీ చేశారు ఈ శిబిరంలో సుమారు 500 మందికి మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆనంద్ మార్గ్ స్వామీజీ, గురుమూర్తి చారు కీర్తి రవీంద్రబాబు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలను సందర్శించిన పులమతి పాఠశాల విద్యార్థులు

**లేపాక్షి, నవంబర్ 16 ప్రభాతవార్త**



కర్మాగారాన్ని పరిశీలించేందుకు వెళుతున్న విద్యార్థులు

మండలంలోని పులమతి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 9,10వ తరగతి విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా తూముకుంట పారిశ్రామికవాడలోని అపేరెల్స్ కర్మాగారాన్ని, మైక్రాన్ సిఎంసి కర్మాగారాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రిటైల్, ఎలక్ట్రానికల్, హార్డ్‌వేర్‌కు సంబంధించి పలు విషయాలను విద్యార్థులు తెలుసుకున్నారు. ఆయా కర్మాగారాల్లో తయారయ్యే రా మెటీరియల్‌ను పరిశీలించారు. దానిని ఇతర కంపెనీలకు ఏ విధంగా పంపడం జరుగుతుందో తెలుసుకున్నారు. ఫ్యాబ్రిక్ రూపంలో వున్న దుస్తులు ఏ విధంగా షర్టులుగా తయారవుతాయో ఆ దశలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం తయారైన దుస్తులను ఇతర కంపెనీలకు ఏ విధంగా పంపాలో అధికారులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, పిడి రామాంజినేయులు, ఒకేషనల్ ఉపాధ్యాయులు కేజియా, నాగరత్న, అనిత, అశ్వత్థనారాయణ, మెర్సీరాణి, పటాన్ బాబా, ఫకృద్దీన్‌ఖాన్, దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి దుర్గాదేవి ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణ పనులు ప్రారంభం

**లేపాక్షి, నవంబర్ 16 ప్రభాతవార్త**


ప్రెస్‌క్లబ్ నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని దుర్గాదేవి ప్రెస్‌క్లబ్ భవననిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. దాతల సహకారంతో జర్నలిస్టులు ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు లేపాక్షి పాత్రికేయులు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

## లేపాక్షిలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**లేపాక్షి, నవంబర్ 16 ప్రభాతవార్త**


గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శనివారం గ్రంథాలయ అధికారి జయసింహారాజు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమకారులు డాక్టర్ ఆర్ఎస్ రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, తదితరుల జీవిత చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ఉ ఆదినారాయణ, కార్యదర్శి రమేష్, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## రామూర్తినాయుడు మృతి చాలా బాధాకరం

### - ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర నవంబర్ 16 ప్రభాతవార్త:**


ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సోదరుడు మాజీ శాసనసభ్యులు శ్రీ నారా రామ్మూర్తి నాయుడు గారి అకాల మరణం చాలా బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామని మడకశిర శాసనసభ్యులు టిటిడి పాలక మండలి సభ్యులు ఎంఎస్.రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. నారా వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## గౌరమ్మ దేవికి చెక్కర హారతులు

**కణేకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా గౌరమ్మ దేవి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని మాల్యం బ్రహ్మసుమద్రం మండల కేంద్రంలోని ప్రధానంగా సిద్దప్ప దేవాలయం దగ్గర వెలిసిన శ్రీగౌరమ్మ దేవికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కలిశాల పట్టుకొని ప్రత్యేకంగా చెక్కర హారతులు ఇచ్చారు. ఈ సందర్బంగా ప్రతి ఇంటిలోనూ పిల్లలు పెద్దలు సంప్రదాయ దుస్తులు ధరించి దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు.

ప్రత్యేక అలంకరలో ఉన్న గౌరమ్మ దేవి →



## ఎస్‌కెయు ఎన్‌ఎస్‌ఎస్ వారిని అభినందించిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ




క్యాంపుకు వెళ్లి వచ్చిన వారితో ఎంపి అంబికాలక్ష్మినారాయణ

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 16 ప్రభాతవార్త**

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలో ఈనెల నవంబర్ 8-14 తేదీలలో 7 రోజులపాటు పాటన్‌లోని హేమచంద్రచార్యఉత్తమ గుజరాత్ యూనివర్సిటీలో జాతీయ సమైక్యత శిబిరం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు ఒక కంటింజెంట్ అధికారి డాక్టర్ కె.శ్రీధర్ ఆధ్వర్యంలో వెళ్లి వచ్చిన సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు ఈ బృందాన్ని, ఎస్కేయూ ఉన్నత యంత్రాంగాన్ని అభినందించారు. గుజరాత్‌లోని హేమచంద్రాచార్య ఉత్తర గుజరాత్ విశ్వవిద్యాలయంలో ఏడు రోజులపాటు (నవంబర్ 8 నుంచి 14 వరకు) జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు (5గర్ల్స్, 5 బాయ్స్) డాక్టర్ కోనంకి శ్రీధర్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. వీరిని అనంతపురం పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు అంబికా లక్ష్మినారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను, అక్కడ ప్రదర్శించి, జాతీయ సమైక్యత శిబిరంలో కార్యశాలలో, శ్యాండ్ ఆర్ట్, ఫోటోగ్రఫీ నైపుణ్యం, సెల్ఫ్‌డిఫెన్స్, అనేక శిక్షణ పూర్తి చేసుకుని, రాష్ట్రానికి తిరిగి వచ్చిన విద్యార్థులను అభినందిస్తూ, జాతీయ సమైక్యతా స్ఫూర్తితో వివిధ సామాజిక కార్యక్రమాల్లో మీరు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ బృందాన్ని అక్కడికి పంపేందుకు కృషి చేసిన శ్రీకృష్ణ దేవరాయ ఉన్నతాధికారులు అయిన ఎ స్కెయు విసి ప్రొ అనితా, రిక్టర్ ప్రొఫెసర్ జి.వెంకట్‌నాయుడుని, రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.రమేష్‌ని, ఎస్కెయు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ మురలీధర్, ఈ బృందానికి నాయకత్వం వహజంచిన ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ శ్రీధర్‌ని అభినందించారు.

## కౌలు రైతులకు రుణసదుపాయం

**- లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింహారావు**




సమావేశంలో మాట్లాడుతున్న ఎల్‌డిఎం నరసింహారావు

**శింగనమల, నవంబర్ 16 ప్రభాతవార్త**

కౌలు రైతులకు కూడా బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింహారావు పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణ సదుపాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారిని ఉమా మహేశ్వరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కౌలుదారు పత్రాలు పొందిన వారు 1.60 లక్షల వరకు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా రుణం పొందవచ్చని తెలిపారు. కౌలు దారు గుర్తింపు దారులు ఉన్నవారు, సాగు చేసిన పంట వారి పేరుతోనే నమోదు చేయబడును, ప్రభుత్వ రాయితీ విత్తనం పెట్టుబడి రాయితీ, పంటల భీమా మొదలగునవి కౌలు రైతులు లబ్ధి పొందుటకు అర్హులని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ టెక్నికల్ సునీత, కెనరా బ్యాంకు మేనేజర్, సిబ్బంది మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్, శింగనమల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా గ్రామోత్సవం అట్టహాసంగా ప్రారంభం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**శింగనమల, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో శనివారం అయిసా 16వ క్రీడా గ్రామోత్సవం అట్టహాసంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచు బి.ఓబులేసు ఆధ్వర్యంలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ మహేష్, సీనియర్ వాలీబాల్ ఆటగాడు రామ్‌గోపాల్‌రెడ్డి, పిఇటి నరసింహారెడ్డి తదితరులు హాజరయ్యారు.

## అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలి

**శింగనమల, నవంబర్ 16 ప్రభాతవార్త**



చీమల నల్లప్ప

నియోజకవర్గంలోని అర్హులైన వారందనికీ పింఛన్లు మంజూరు చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షులు చీమల నల్లప్ప పేర్కొన్నారు. శనివారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో డప్పు కళాకారులు, చర్మకార్మికులు, వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్‌దారులు నిబంధనల పేరుతో తొలగించ రాదని, నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గం ఎక్కువగా ఉందని వారందరినీ దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో మాదిగల హక్కుల పరిరక్షణ సమితి కమిటీలు ఏర్పాటు చేసి సంఘాలను బలోపేతం చేస్తామని, గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని రకాల సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.

## బీసీ స్టడీ సర్కిల్ ప్రారంభం

**- నిరుద్యోగ యువతకు ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు**

**- నగర తెలుగు యువత అధ్యక్షుడు బొమ్మినేని శివ..**

**అనంతపురం అర్బన్ నవంబర్ 16 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల డీఎస్సీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిల్ ద్వారా శనివారం నుండి ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించడం పట్ల నిరుద్యోగ యువకులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అనంతపురం నగరం తెలుగు యువత అధ్యక్షుడు బొమ్మినేని శివ పేర్కొన్నారు శనివారం బొమ్మినేని శివ మాట్లాడుతూ సీఎంగా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ ద్వారా 16, 347 పోస్టుల భర్తీ భర్తీ చేయాలని నిర్ణయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ బీసీ స్టడీ సెంటర్లో 66 బీసీలకు, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 చొప్పున సీట్లు, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 10 శాతం సీట్లు కేటాయించారు. రెండు నెలల ఉచిత కోచింగ్ సమయంలో అభ్యర్థులకు నెలకు 1500 స్టయిఫండ్, స్టడీ మెటీరియల్ కోసం 1000 రూపాయలు ఇస్తారన్నారు. ఈ బీసీ స్టడీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవకాశాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు

## మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ ఆదేశాలు ఇవ్వాలని అంగన్‌వాడీల మహాధర్నా

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్**



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపు మేరకు అంగన్వాడి మినీ సెంటర్లను మెయిన్‌సెంటర్లుగా మార్చుతూ ఆదేశాలు తక్షణమే విడుదల చేయాలని, 42 రోజుల సమ్మె ఒప్పందాన్ని అమలు చేయాలని, మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు, ప్రమోషన్లు, వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనంతపురం కలెక్టరేట్ వద్ద అంగన్వాడీలు మహాధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు శకుంతల, రమాదేవిలు మాట్లాడుతూ.. 42 రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మె ముగిసి నేటికీ ఎనిమిది నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం రాసి ఇచ్చిన ఒప్పందం మేరకు ఏ ఒక్క డిమాండ్‌ను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడానికి రాష్ట్రం అప్పులను కారణంగా చూపడం మానుకోవాలన్నారు. మా సమస్యలను వెంటనే పరిష్కరించక పోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోశాధికారి శకుంతల, రమాదేవి, జమున, 11 ప్రాజెక్టు అధ్యక్షులు, కార్యదర్శిలు రేవతి, గోవిందమ్మ, మేరీ, రమణమ్మ, శ్రీదేవి, విజయలక్ష్మి, నాగేశ్వరమ్మ, గోవిందమ్మ, ధనలక్ష్మి, సత్యవతి, రామాంజినమ్మ, పాతక్క, తిప్పిరమ్మ, విజయనిర్మల, ఏపిమున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం జిల్లా అధ్యక్షులు ఏటిఎం నాగరాజ్, ఎర్రిస్వామి, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, మద్దతు తెలియజేశారు. ఆజంబాషా, చంద్రశేఖర్, తదితర అంగన్‌వాడీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సదస్సుకు భారీగా తరలిన వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**శింగనమల నవంబర్ 16 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలో శనివారం లలిత కళా పరిషత్ నందు ఉమ్మడి అనంతపురం జిల్లా మాదిగల ఆత్మీయ సదస్సుకు సింగనమల మండలం నుండి ఎమ్మార్పీఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. మండల ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు చిన్న జలాలపురం ఓబులేసు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ హాజరవుతున్న కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న మాదిగ సోదరులందరూ పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు ఆధారంగా త్వరలోనే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ మొదలవుతుంది అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## వాడి వేడిగా సర్వ సభ్య సమావేశం

**- అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీసిన సభ్యులు**



సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**కూడేరు, నవంబర్ 16 ప్రభాతవార్త**

సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంపై మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. కూడేరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యులు సమస్యలను ఏకరువు పెట్టారు. రెండు, మూడు పర్యాయాలు సమావేశం దృష్టికి తీసుకొచ్చిన సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని సభ్యులు అన్నారు. ఎందుకు సమావేశాలు పెట్టడమంటూ ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని నిలదీశారు. అదే విధంగా ముఖ్య అధికారులు హాజరు కాకుండా కింది స్థాయి సిబ్బందిని పంపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు ఎజెండా లేకుండా సమావేశ: ఏంటని నారాయణపురం సర్పంచు ప్రశ్నించారు. ఎంపిడిఓ కుళ్లాయిస్వామి స్పందించి ప్రస్తుత అభివృద్ధి పనులపై జరగాల్సిన పనులపై సర్పంచుల సమస్యలను పరిగనలోకి తీసుకుని పరిష్కరించడం లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి నారాయణరెడ్డి, వైస్ ఎంపిపిలు దేవా, సుబ్బమ్మ, జడ్పిటిసి అశ్విని, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు

**ఆత్మకూరు నవంబర్ 16 ప్రభాతవార్త**

అపార్‌కు సంబంధించి ప్రత్యేక ఆధార్ కేంద్రంను మండల కేం ద్రంలో గల జూనియర్ కాలేజ్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఓ లక్ష్మినరసింహ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదా ర్యర్థులు ఆధార్ అప్డేషన్ చేసుకునేందుకు జూనియర్ కాలేజ్‌లో ఆధార్ కేంద్రంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.18వ తేదిన ఆత్మకూరు హైస్కూల్,కె,జి,బి,వి,హోళీ స్పిరిట్, కొత్తపల్లి,విద్యార్థులు,19వ తేదిన ముట్టాల,తలుపూరు,జూనియర్ కాలేజ్, డి,కె,తాండా,పి,యాలేరు,20వ తేదిసనప, మదిగుబ్బ, లిటిలబి, యాలేరు, తోపుదుర్తి,పి.యాలేరు.21 వ తేది లిటిల్ఏంజిల్, పంపనూరు, పంపనూరు తాండా,ఒడ్డుపల్లి,సనప,22వ తేది ఎస్‌జెఆర్,గోల్డెన్‌బెల్, విద్యావిహార్, 23 వ తేది రంగంపేట,వి,డి తాండా,వేపచెర్ల, వి,ఎగువతాండా, సింగంపల్లి,సింగంల్లి తాండా విద్యార్థులు అయా తేదిలల్లో వచ్చి తమ ఆధార్‌ను సరిచేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**అనంతపురం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**



అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయతీలో గల పురాతన వేంకటేశ్వరస్వామి దేవాలయంలో 200 సంవత్సరాల అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామికి 81వ శనివారం అభిషేకం, అలంకరణ కార్యక్రమాలను చిన్నంపల్లి గ్రామపంచాయతీ కి చెందిన మారినేని నరేష్,స్నేహలత దంపతులు మరియు కుటుంబ సభ్యులు చేపట్టి స్వామి వారి ఆశీస్సులు అందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అహుడా చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన చంద్రన్న టైలర్స్ యూనిన్ నాయకులు



టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, నవంబర్ 16 ప్రభాతవార్త**

ఇటీవల ఎన్డీయే ప్రభుత్వం నామినేటెడ్ పదవులు భర్తీ చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా అనంతపురం నగరానికి చెందిన ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు టిసి వరుణ్‌ను అహుడా చైర్మన్‌గా నియమించడం పట్ల అనంతపురం జిల్లా చంద్రన్న టైలర్స్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం అనంతపురం నగరం జనసేన పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం టిసి వరుణ్‌ను చంద్రన్న టైలర్స్ యూనియన్ అధ్యక్షులు వాల్మీకి ముత్యాలు ఆధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాల్మీకి ముత్యాలు మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడే వారికి ఎప్పటికైనా పదవులు లభిస్తాయన్నారు. టిసి వరుణ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షురాలు అక్కమ్మ, రవిశంకర్, నాగరాజు జయలక్ష్మి రాధిక, ఉమాదేవి, రాజా, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## భక్త కనకదాస జయంతిని జయప్రదం చేయండి

**మండల అధ్యక్షులు బండి ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు**



భక్త కనకదాసు జయంతి ఉత్సవాల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**

కురబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు జయంతి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రోల్ మండల అధ్యక్షులు బండి ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు పిలుపునిచ్చారు.అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లో శనివారము సంకాలం 6 గంటలకు అనంతపురం రూరల్ మండల అధ్యక్షుడు బండి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కురుబ సంఘ ము సమావేశం నిర్వహించారు. ఈనెల 18 వ తేదీన శ్రీ భక్త కనకదాస 537 వ జయంతి కార్యక్రమాన్ని అనంతపురం పట్టణంలో గుత్తి రోడ్డు లో గల కేటీఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర భక్త కనకదాసు జయంతి కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, మండల అధ్యక్షులు బండి ఈశ్వరయ్య తెలిపారు. శనివారం మండల అధ్యక్షులు బండి ఈశ్వర య్య నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి జిల్లా కురుబ లు అధిక సంఖ్యలో పాల్గొని కురుబల ఐకమత్యాన్ని నిరూపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు గుత్తి రోడ్డు లో గల శ్రీ భక్త కనకదాస విగ్రహానికి పూల మాలలు వేసి 11 గంటలకు కేటీఆర్ ఫంక్షన్ హాల్లోసమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా కలెక్టర్ మరియు అధికారులు కురుబ సంఘము నాయకులు, కురుబ కులస్తులు అందరూ పాల్గొని ఐకమత్యం నిరూపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిల్లే నరేంద్ర,రాప్తాడు, నియోజకవర్గం అధ్యక్షులు వెంకటాపురం మురళి కురవ సంఘం నాయకులు బి గంగాధర్,జి.రామాంజనేయులు,ఎ. రామంజి, ఏ. సురేంద్ర లింగమయ్య వెంకట రాముడు వీరేష్, రాజగోపాల్, బాలరాజు, బొజ్జప్ప, నారాయణస్వామి, బండి రాజు వీర్నారప్ప,ఆది, రామలింగ, పల్లెప్ప, నాగేంద్ర, గంగాధర్,గోవిందప్ప, గంగప్ప,బీరన్న, శ్రీనివాసులు, తగరకుంట కృష్ణ, రామకృష్ణ, శ్రీనివాసులు, రాగే రామకృష్ణ, తిరుపాలు, బయన్న, ప్రసాద్, సత్యనారాయణ, బిల్లే నగేష్ , బిల్లే నాగేంద్ర, కొందూరు భీరన్న,సీత గొండు బీర న్నగోనిపట్ల శ్రీనివాసులు గంగలకుంట కృ ష్ణచిత్ర రామకృ ష్ణరెబ్బల శ్రీనివాసులు, రాగే రామకృ ష్ణతిరుపాలుబయన్న, ప్రసాద్,గేట్ సత్యనారాయ ణబిల్లే నాగేష్,బిల్లే నాగేంద్ర, కొందూరు బిరన్న తదితరులు పాల్గొన్నారు.

## 18న భక్తకనకదాసు జయంతిని జయప్రదం చేయండి

**- కురువ సంఘం నాయకులు**



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

**రాప్తాడు, నవంబర్ 16 ప్రభాతవార్త**

కురువకుల ఆణిముత్యం భక్త కనకదాసు అని రాప్తాడు నియోజకవర్గ కురవ సంఘ అధ్యక్షుడు బుల్లె నరేంద్ర అన్నారు. మండల కేంద్రంలోని బ్రహ్మంగారి దేవాలయంలో నియోజకవర్గ కురుబ కులస్తులు శనివారం సమావేశం నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గం కురవ సంఘం అధ్యక్షులు నెమలి వరం బుల్లె నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజినేయులు,నియోజకవర్గ అధ్యక్షులు బుల్లె నాగేంద్ర మాట్లాడుతూ.. కురుబలు గొప్పతనాన్ని తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని క్రీస్తు పూర్వం వేల సంవత్సరాల నాడే హస్తీనపురం రాజధానిగా ఏకచత్రాధిపత్యంగా భారతదేశాన్ని పరిపాలించిన కౌరవ కులమే మన కురబ కులం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని కురుబ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పంపు కొండప్ప, టిడిపి సీనియర్ నాయకులు బీరన్న, గోనిపట్ల శీన, ఆకుతోటపల్లి మురళీ, ఉమ్మడి జిల్లాల కురవల తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**ఆత్మకూరు నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన్నాడు.స్థానిక పోలీసులు,బంధువులు తెలిపిన వివరాలు మేరకు ఇంద్ర (22) అనే యువకుడు ఉదయం ఇంటిలో ఎవ్వరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.మృతుడు చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడే వాడని దీంతో తీవ్ర మనస్థాపంతో ఆత్మహత్య పాల్పడాడని తెలియజేశారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు. పోస్టుమార్టం కోసం శవాన్ని జిల్లా అసుపత్రికి తరలించామన్నారు.

## సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పామిడి, నవంబర్ 16 ప్రభాతవార్త**

పట్టణంలోని 33/11 కెవి సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ వర్క్ కారణంగా ఈనెల 18న సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారుల సహకరించాలని ఏపిఎస్పీఎడిసిఎల్ ఏఈ మదుసూదన్ శనివారం ప్రభాతవార్త ద్వారా తెలియజేశారు. లైన్ మెయింటెనెన్స్ వర్క్ కారణంగా పామిడిలోని పి.కొత్తపల్లి ఫీడర్, ఎ ద్దులపల్లి పాళ్యం సబ్‌స్టేషన్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయటం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

## శ్రీ కాశీవిశేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ



ఎంపి అంబికా లక్ష్మినారాయణను సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

**బుక్కరాయసముద్రం నవంబర్ 16 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మకట్టవద్ద వెలసిన శ్రీ కాశీవిశాలాక్షిసమేత శ్రీ కాశీవిశేశ్వరస్వామి,శ్రీ ముసలమ్మతల్లి ని కార్తీక మాసం సందర్భంగ శనివారం అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ వారి కుటుంబసభ్యులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివస్వాములకు శివభక్తులకు అన్నదానకార్యక్రమం చేశారు.బుక్కరాయసముద్రం గ్రామంలో నూతనంగ నిర్మిస్తున్న శ్రీ అయ్యప్పస్వామి దేవాలయాన్ని పరిశీలించి ఆలయం నిర్మాణం పనులు ఎంతవరకు వచ్చాయని కమిటి సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆలయకమిటి సభ్యులు దేవాలయం నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరడమైనది.ఎంపి అంబికా లక్ష్మినారాయణను ఆలయ కమిటి సభ్యులు కేశన్న, శివకుమార్, గంటాచంద్రశేఖర్, అశోక్ తదితిరులు ఎంపిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారివెంట ఆయన కుమారుడు అంబికా వీక్షిత్,గొట్లూరు సురేష్,నరేష్, ఎర్రిస్వామి తోపాటు అంబికా టీమ్‌సభ్యులు తదితిరులు పాల్గొన్నారు.

## అనంతపురం ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయండి

**- కాంటినెంటల్ కాఫీ సంస్థకి ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**



సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, నవంబర్ 16 ప్రభాతవార్త**

అనంపతురం ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కాంటీనెంటల్ సంస్థకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని దుగ్గిరాలలోని కాంటినెంటల్ కాఫీ పరిశ్రమను శనివారం ఆయన పరిశీలించారు. కాంటినెంట్ కాఫీ పరిశ్రమ యాజమాన్యం ఆహ్వానం మేరకు ఆయన వెళ్లారు. పరిశ్రమకు సంబంధించిన పలు అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంస్థ డైరెక్టర్ మోహన్‌తో కలిసి అల్పాహార విందులో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి కాంటినెంటల్ అధినేత రాజేంద్రప్రసాద్ దృష్టికి పలు అంశాలు తీసుకెళ్లారు. ఎక్కువ మందికి ఉపాధి కల్పించే విధంగా ఏవైనా చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ఇందుకు అనంతపురం ప్రాంతం అనుకూలంగా ఉంటుందన్నారు. తమ సహకారం కూడా పూర్తి స్థాయిలో ఉంటుందన్నారు. దీనికి వారు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. కాంటినెంటల్ కాఫీ సంస్థ చిన్నగా ప్రారంభమై.. ఇవాళ రాష్ట్రంలో ఒక బ్రాండ్‌గా మారిందన్నారు. వారు మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంస్థలు అనంతపురంలో పరిశ్రమలు ఏర్పాట చేసేందుకు వస్తే.. తమ వంతుగా సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి కాంటినెంటల్ సంస్థ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

## మంద కృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలికిన బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు

**అనంతపురం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**



మందకృష్ణ మాదిగ ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

ఎంమ్మార్పీఎస్ వ్యవస్థాపద్యక్షులు మందకృష్ణ మాదిగ అనంత జిల్లాకు విచ్చేసిన సందర్భంగా శనివారం బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు గజమాల వేసి మర్యాదపూర్వకంగా ఆయనకు, బేడ, బుడగ,జంగం, సంక్షేమ, సంఘం అనంతపురం జిల్లా నాయకులు శిరిశాల అంజి, శిరిశాల రాంబాబులు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో శిరిశాల మల్లికా బలగొల్ల చిన్న మారెన్న మోతి దస్తగిరి బలగొల్ల కుళ్లాయప్ప శిరిశాల శేఖర సిరిగిరి సూరి జమ్మయ్య రాజు మాధవ మురళి మోతి ఎర్రిస్వామి నారాయణస్వామి మోతి కుళ్లాయప్ప రమణ లోకేష్ రాజేష్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమి పూజలు చేసిన వడ్డే లక్ష్మీ శ్రీనివాస్ దంపతులు

**అనంతపురం రూరల్, నవంబర్ 16 ప్రభాతవార్త**



పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వడ్డే శ్రీనివాసులు దంపతులు

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీ ఎంపీటీసీ 2, ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి, మహిళా నాయకురాలు వడ్డే లక్ష్మీ శ్రీనివాసులు దంపతులు కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీశైలంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మల్లికార్జున స్వామిని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు అందుకొని తీర్థప్రసాదల స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున శ్రీశైలంలో ప్రత్యేక పూజ చేసి మల్లికార్జున భ్రమరాంబికాలను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## 18న సచివాలయం ఎదుట ధర్నా

**బుక్కరాయసముద్రం నవంబర్ 16 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని పలు కాలనీల్లో నిరుపేదలు ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుచున్నారు.ఇంటి అద్దెలు కట్టుకోలేక అవస్థలు పడుచున్నారు.అర్హులైనవారికి ఇంటిస్థలాలు ఇవ్వాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం శింగనమల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండుచేశారు.ఈ సందర్భంగ కరపత్రాలను విడుదలచేశారు.ఇండ్లు లేనివారికి గ్రామాల్లో 3 సెంట్లు,పట్టణాల్లో 2 సెంట్లు స్థలాలు ఇవ్వాలని ఈ నెల 18న అన్ని గ్రామ సచివాలయాల ఎదుట ధర్నా కార్యక్రమం చేపడు తున్నట్లు వారు తెలిపారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం →



04ATP13_04ATP13.qxd 16-11-2024 PM 10:23 Page 1



## ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మినీ అంగన్వాడీలు కలెక్టరేట్ వద్ద ధర్నా

**పుట్టపర్తి టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త**



ధర్నాలో పాల్గొన్న అంగన్వాడి వర్కర్లు

మినీ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. జిల్లా కేంద్రానికి వస్తున్న అంగన్వాడీలను పోలీసులు ఎక్కడికి అక్కడ అడ్డుకున్న అంగన్వాడి కార్యకర్తలు కలెక్టరేట్ వద్దకు చేరుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తించాలని, ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు ఇంతియాజ్, జి ఎల్ నరసింహులు, ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ గతంలో అంగన్వాడీలు 42 రోజులపాటు నిరసన దీక్షలు, ఆందోళనలు చేపట్టినప్పుడు అప్పటి ప్రభుత్వం వారి డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చినప్పటికీ మోసం చేసిందన్నారు. మినీ అంగన్వాడీలు వంటపని, రికార్డుల పని, బోధన పనులు, చిన్నారుల సంరక్షణలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పనికి తగ్గ వేతనం అందలేదన్నారు. మినీ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి మెయిన్ అంగన్వాడీలుగా గుర్తించి పనికి తగిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ విజయ సారధికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి ఘటనలో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి



కళాశాల వద్ద ఆందోళన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

**పుట్టపర్తి టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న విద్యార్థి ప్రేమ సాయి మృతి ఘటనలో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ డిమాండ్ చేశారు. ఈనెల 13వ తేదీ హిందూపురం కు చెందిన విద్యార్థి ప్రేమ సాయిపై సహచర విద్యార్థులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన విద్యార్థి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి హిందూపురంలో మృతి చెందాడు. విద్యార్థి ప్రేమ సాయి మృతి ఘటనకు సంబంధించి అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ జరపాలని శనివారం సాయంత్రం ఇంజనీరింగ్ కళాశాల ఎదుట సిపిఎం నాయకులు ఆందోళన నిర్వహించారు. కళాశాలలో జరిగిన ర్యాగింగ్ కు విద్యార్థి బలి అయ్యాడని, ఈ ఘటనపై పుట్టపర్తిలో పోలీసులు ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం విచారకరం అన్నారు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. తక్షణమే పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో కళాశాల ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై పుట్టపర్తి అర్బన్ సీఐ సునీత మాట్లాడుతూ బాధితుల నుంచి ఇంతవరకు తనకు ఫిర్యాదు అందలేదని ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రేమ సాయి మృతదేహంతో బాధిత బంధువులు, విద్యార్థి సంఘాలు కళాశాల వద్ద ఆందోళనకు వస్తాయన్న సమాచారంతో పోలీసులు కళాశాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆరు కిలోమీటర్ల ప్రయాణం అరగంట పడుతోంది..!

**ఉరవకొండ, నవంబర్ 16 ప్రభాతవార్త**



వర్షం రాకతో బురదమయంగా మారిన ఉరవకొండ-ఇంద్రావతి రోడ్డు

ఉరవకొండ - ఇంద్రావతి రోడ్డు మరింత అధ్వాన్నంగా మారింది. ఉరవకొండ నుండి ఇంద్రావతికు 6 కిలోమీటర్ల ప్రయాణం కాస్త అరగంట పడుతోంది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో బీటీ రోడ్డు మంజూరు అయినా పనులు అంగుళం కూడా కదలలేదు. దీంతో అప్పటికే అడుగుకో గుంత అన్న చందంగా ఉన్న బీటీ రోడ్డులో గరుసుమట్టి మాత్రమే వేయగా రాకపోకలకు కొంత ఇబ్బందులు తొలగాయి. అయితే ఇటీవలి కాలంలో కురుస్తున్న వర్షాలకు గరుసుమట్టి కూడా కొట్టుకుపోగా రోడ్డులో గుంతలు అధికమై, వర్షపునీరునిలబడి ప్రయాణంనరకప్రాయంగామారుతోంది. ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు సైతం గురవుతున్నాయి. రాష్ట్రంలో అధికారంలోవున్న కూటమి ప్రభుత్వం ఆర్అండ్బీ రహదారుల్లో గుంతలు పూడ్చివేత చేపట్టిన విధంగానే ఈ పంచాయతీరాజ్ రోడ్డుకు కూడా మరమ్మతులు చేయించి రాకపోకలకు ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రంధాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

**కనగానపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త**



చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న గ్రంథాలయ అధికారి గోవిందు

మండల కేంద్రం లోని గ్రంధాలయం నందు శనివారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మూడవరోజు గ్రంథాలయాధికారి గోవిందు ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ. గ్రంధాలయ ఉద్యమానికి వారు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థిని,విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకొని అభివృద్ధి పథంలో నడవాలని అనారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బిల్లే భాస్కర్, ఉపాధ్యాయులు బాబ్జాన్, విద్యార్థిని, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## మద్యం ఎమ్మార్పీ ధరలకు అమ్మాలి

**పెనుకొండ నవంబర్ 16 ప్రభాతవార్త**

మద్యం షాపులలో మద్యం ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య పేర్కొన్నారు. శనివారం ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు బెల్ట్ షాపులపై అప్రమత్తంగా ఉండాలన్నారు కర్ణాటక మద్యం పై నియంత్రణ పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడైనా మద్యం అధిక ధరలకు అమ్మితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి, ఎక్సైజ్ సీఐ సృజన్ బాబు, ఎస్సైలు రాజశేఖర్,రాముడు సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రజల ఆవేదన, అసంతృప్తిని గమనించండి

**- హెచ్ఆర్సి లోకాయుక్తలను అమరావతికి తరలించడాన్ని ఆపండి - కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ఇన్చార్జ్ దాదాగాంధీ డిమాండ్**

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**



విలేకర్లతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత దాదాగాంధీ, గాజుల వాసు

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సి), లోకాయుక్తలను కర్నూల్ నుంచి అమరావతికి తరలించే విషయాన్ని మానుకోవాలని అనంతపురం అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర నేత శాలిని దాదా గాంధీ డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రజల ఆవేదన, అసంతృప్తిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఏ దేశమైనా ఏ రాష్ట్రమైనా అభివృద్ధి, అధికార వికేంద్రీకరణల ద్వారానే ప్రాంతాల మధ్య అసమానతలు తొలగిపోతాయని శ్రీభాగ్ ఒప్పందం, శ్రీకృష్ణ, శివరామకృష్ణన్, బొత్సన్ కమిటీ నివేదికలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. వికేంద్రీకరణలో భాగంగా గత వైసిపి ప్రభుత్వం రాయలసీమలోని కర్నూలులో హైకోర్టును, న్యాయ అకాడమీ, లోకాయుక్త హెచ్ఆర్సిలను ఏర్పాటు చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నం చేసింది. అందులో లోకాయుక్త, హెచ్ఆర్సిలను ఏర్పాటు చేసింది. మిగిలిన హైకోర్టు న్యాయ అకాడమీల ఏర్పాటు కోసం కావాల ఇసన స్థల ససేకరణ కూడా పూర్తిచేసింది. అంతలోనే కొంత మంది కోర్టులలో వ్యాజ్యం వేసి అడ్డుకున్న కారణంగా హైకోర్టు లా అకాడమీ ఏర్పాటు కార్యరూపం దాల్చలేదు. నేడు తిరిగి అధికారం చేపట్టిన టిడిపి కూటమి ప్రభుత్వం వెనుకటిలాగే అమరావతికి అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి అనే నినాదంలో భాగంగా ఉన్నఫలంగా రాయలసీమ నుంచి హెచ్ఆర్సి లోకాయుక్తలను అమరావతికి తరలించే దుర్మార్గానికి పూనుకున్నారు. ఈ చర్యను రాయలసీమ వాసులు జీర్ణించుకోలేరు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం హెచ్ఆర్సి, లోకాయుక్తలను రాయలసీమ హక్కుగా భావించి అమరావతికి తరలించడాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీశైలంలో చెప్పిన విధంగా రాయలసీమను రతనాలసీమ వైపు తీసుకుపోయి రాష్ట్రం మరోసారి చీలిక వైపు వెళ్లకుండా చూడాలి, ఈ ప్రాంత ప్రజల ఆవేదన, అసహనాన్ని గమనించాలి, లేకుంటే మరొక్కసారి రాయలసీమ ఉద్యమం ఉవ్వెత్తున లేస్తుంది. అందులో దగా కోరు ప్రభుత్వాలు దగ్గమైపోతాయి అని దాదా గాంధీ హెచ్చరించారు.

## శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయండి

**- రాయలసీమ జిల్లా నుంచి పలు సంస్థలను తరలించడం ఆపండి - రాయలసీమ ఉద్యమకారుల నిరసన**

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**



అనంతపురంలో స్వాతంత్ర్య సమరయోధుడు పప్పూరు రామాచార్యులు విగ్రహం ఎదుట నిరసన చేస్తున్న ఉద్యమకారులు

శ్రీబాగ్ ఒప్పందం (1937, నవంబర్ 16) జరిగిన రోజు కాబట్టి ప్రతి నవంబర్ 16న రాయలసీమ ప్రాంత హక్కు దినోత్సవం జరుపుకోవడం రాయలసీమ ప్రాంత ఉద్యమకారులకు ఆనవాయితీగా వస్తోంది అని వక్తలు అభిప్రాయ పడ్డారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని కోర్టు రోడ్డులో ఉన్న స్వాతంత్ర్య సమరయోధులు పప్పూరు రామాచార్యులు విగ్రహం వద్ద శనివారం రాయలసీమ జలసాధన సమితి,రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమకారులు పెద్ద ఎత్తున తమ హక్కుల సాధన కోసం తుంగభద్ర సమాంతరకాలువ నిర్మాణం, హంద్రీనీవాకాలువ వెడల్పు, గుండ్రేవుల వేదవతి ప్రాజెక్టులను నిర్మించడం, కృష్ణనదిపై తీగెల వంతెన నిర్మాణం బదులుగా బ్రిడ్జి కం బ్యారేజీ వెంటనే నిర్మించాలని, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని నినాదాలుచేశారు. ఈసందర్భంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతం నుంచి తరలించే ప్రయత్నిస్తున్న లోకాయుక్త, హెచ్ఆర్సి, కర్నూలు నేషనల్ లా యూనివర్సిటీ, కడపలోని అనంత ప్రగతి గ్రామీణ బ్యాంక్ హెచ్ ఆఫీస్ బిల్డింగ్ను, కొప్పర్తికి కేంద్రం కేటాయించిన టెక్నాలజీ సెంటర్ను అమరావతికి తరలించడాన్ని రాయలసీమ ప్రాంత ఉద్యమకారులైన తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, రామ్కుమార్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ జిల్లా నేత రామ్కుమార్, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, లాయర్ ప్రకాష్, రాయలసీమ ఉద్యమకళాకారులు సిగిలిరేవు రామాంజినేయులు, ఇతర మిత్రులు ఇండ్ల ప్రభాకర్రెడ్డి, అల్తాఫ్, నాగేంద్ర, పుట్లూరు బాస్కర్రెడ్డి, నూర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## "పంకా" పరువు పోతోంది.."మాలగుండ్ల" మళ్లీ రాకు..!!

**- ఇన్చార్జ్ పర్మిషన్ లేకుండా పెనుకొండ నియోజకవర్గంలో పర్యటించకండి**
**- మాకు గ్రూపులు లేవు జగనే మా గ్రూపు..అధిష్టానం అనుమతి తీసుకో నీ వెంట నడుస్తాం**
**- గోరంట్ల వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి శంకర్నారాయణపై మండిపడ్డ మండల నాయకులు**





సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి మండల నాయకులు , సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు

**గోరంట్ల, నవంబర్ 16 పభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీమంత్రి మాలగుండ్ల శంకర్నారాయణ మీ గ్రూపు రాజకీయాల కోసం మీ బినామీ అనుచరులను కాపాడుకునేందుకు అధిష్టానం నీకు ఎలాంటి బాధ్యతలు ఇవ్వకున్నా మండలాల్లో తిరుగుతూ గ్రూపులు చేస్తూ పార్టీ పరువు తీస్తున్నావ్ ఇక మీదట ఇన్చార్జ్ అనుమతి లేకుండా మండలాల్లో పర్యటిస్తే సరైన సమాధానం చెబుతామని పెనుకొండ మాజీ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్నారాయణకు గోరంట్ల మండల వైసిపి నాయకులు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. గోరంట్ల పట్టణంలోని వైసిపి కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మేజర్ పంచాయతీ ఉపసర్పంచు రాజారెడ్డి మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గానికి ఇన్చార్జ్గా అధిష్టానం ఆదేశాల మేరకు మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్ నియమించబడ్డారని అయితే ఎలాంటి బాధ్యతలు లేని స్థానిక మాజీ ఎమ్మెల్యే గోరంట్ల మండలంలో అనధికారికంగా పర్యటిస్తూ వివాదాలకు కారణం అవుతూ పార్టీకి చెడ్డపేరు వచ్చేలా ప్రయత్నిస్తున్నారని ఇది సరైందికాదన్నారు. అనంతరం మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ అయ్యా శంకర్నారాయణ గతంలో నువ్వు నీ అనుచరులు చేసిన అగడాల వల్ల పార్టీకి చాలా చెడ్డపేరు వచ్చింది వాటి ప్రక్షాళన కోసం జగన్మోహన్రెడ్డి మాజీ మంత్రి ఉషాశ్రీకి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అనంతరం మాజీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు గంపల రమణారెడ్డి మాట్లాడుతూ ఆయ్యా శంకర్నారాయణ గతంలో నువ్వు ఎమ్మెల్యేగా వున్నప్పుడు నియోజకవర్గంలో సొంత పార్టీకి చెందిన 100 మందికిపైగా కేసులు పెట్టిన ఘనత నీవి కాదా ఆ చెడ్డ పేరుతోనే కదా జగన్మోహన్రెడ్డి జిల్లా సరిహద్దులు దాటించారని అయినా నీలో మార్పు రాక నీ సొంత ఆస్తులు నీ బినామీ వ్యక్తులను కాపాడుకోవాలని పార్టీకి చెడ్డ పేరు తేవాలని ప్రయత్నిస్తున్నావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకమీదట పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్, మండల శాఖకు సమాచారం లేకుండా మండలంలో పర్యటిస్తే తగిన బుద్ధి చెప్పేందుకు వెనుకాడము ఖబడ్దార్ అంటూ మాజీ మంత్రి శంకర్నారాయణను హెచ్చరించారు. ఈ సందర్భంగా వైసిపికి చెందిన పార్టీ నాయకుడు భక్తర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంపల రమణారెడ్డి, మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, ఉపసర్పంచు రాజారెడ్డి, పుడగుండ్లపల్లి శివారెడ్డి, మాజీ ఎంపిటిసి గంగిరెడ్డి, జొన్న ఆంజనేయులు, సర్పంచు అంజి, ఎంపిటిసి ఓబుల్రెడ్డి, అంగడి నారాయణరెడ్డి, మైనార్టీ నేతలు నజురుల్ల, భక్తర్, సిరగంవాండ్లపల్లి శివ, బయపురెడ్డి, సుబహాన్, భాస్కర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లేడీ సెక్యూరిటీ ఉద్యోగిపై లైంగిక దాడి....శాండిల్స్ కంపెనీలో శాడిస్ట్

**- గోరంట్ల మండలం బూదిలి వద్ద గల శాండిల్స్ కంపెనీలో ఘటన**
**- సూపర్వైజర్కు లొంగలేదని వేధింపులు..విధి నిర్వహణ పేరుతో దాడి**
**- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు..అండగా నిలిచిన కమ్యూనిస్టులు**





ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ,ఒంటిపై గాయాలు చూపిస్తున్న దృశ్యం

**గోరంట్ల, నవంబర్ 16 ప్రభాతవార్త**

ఒక ప్రైవేటు కంపెనీలో మహిళా సెక్యూరిటీగా విధులు నిర్వహించే ఆ ఉద్యోగిపై ఉన్నతాధికారిగా పనిచేసే సూపర్వైజర్ తరుచూ లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని ప్రశ్నిస్తే దడి చేశాడని బాధిత మహిళ గోడు వెల్లబోసుకుంటూ గోరంట్ల ఆసుపత్రిలో చేరింది. ఈ సంఘటన శనివారం గోరంట్ల మండలంలోని బూదిలి గ్రామం వద్ద గల ఓ ప్రైవేటు కంపెనీలో చోటు చేసుకుంది. బాధిత సెక్యూరిటీ ఉద్యోగిగా పనిచేస్తున్న రాజేశ్వరి గోరంట్ల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధిత సెక్యూరిటీ ఉద్యోగి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గోరంట్ల మండలం బూదిలిగ్రామం వద్ద వునన ఓ కంపెనీలో ప్రైవేటు ఏజెన్సీ ద్వారా గత మూడు సంవత్సరాల క్రితం సెక్యూరిటీగా చేరానని భర్త దూరంగా వుంటూ ఒంటరిగా జీవిస్తున్నానన్న సమాచారం మేరకు అదే కంపెనీలో సెక్యూరిటీ వింగ్ సూపర్వైజర్ లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడని బాధిత మహిళ ఆరోపిస్తోంది. ఇందులో భాగంగా శనివారం విధుల్లో వున్న సందర్భంలో తనకు లైంగికంగా సహకరించకపోతే ఉన్న ఉద్యోగాన్ని పీకేస్తానని బెదిరించాడని అతన్ని వ్యతిరేకించినందుకు నాపై దాడి చేశాడని బాధితురాలు ఆరోపించారు. గోరంట్ల ప్రభుత్వాసుపత్రిలో బాధితురాలికి డాక్టర్ వినోద్ వైద్యపరీక్షలు నిర్వహించారు. బాధితురాలి అభ్యర్థన మేరకు సమాచారం తెలుసుకున్న కమ్యూనిస్టు పార్టీ నాయకులు బాధితురాలికి అండగా నిలిచారు. ఈ సంఘటనపై పోలీసుల విచారణలో వాస్తవ విషయాలు తెలియాల్సి వుంది.

### వానవోలులో ఇంటింటా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు

**గోరంట్ల, నవంబర్ 16 ప్రభాతవార్త**

మండలంలోని వానవోలు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని సీనియర్ నాయకుడు బాలకృష్ణచౌదరి, మాజీ ఎంపిటిసి జిలాన్, స్టోర్ డీలర్ రాఘవనాయుడు, సీనియర్ నాయకులు రఫీ, యూనిట్ ఇన్చార్జ్ వెంకటేష్, తదితరులు టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులు

## యుపిఎస్సి సివిల్స్, ప్రిలిమినరీ, మేయిన్స్ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**పుట్టపర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త**

యుపిఎస్సి నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ మరియు మెయిన్స్ పరీక్షలకు అర్హత గల శ్రీ సత్య సాయి జిల్లా వాసులకు వెనుకబడిన తరగతులు(బిసి) షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ)మరియు షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) చెందిన అభ్యర్థులకు విజయవాడ నందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి నిర్మల జ్యోతి ఓ ప్రకటనలో తెలియజేశారు. కావున అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 24వ తేదీ లోపు జిల్లా వె.త. సంక్షేమ మరియు సాధికారత అధికారి కార్యాలయము నందు దరఖాస్తులు ఇవ్వాలన్నారు. నవంబర్ 27వ తేదీన స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించబడును. అందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ఆధారంగా విజయవాడ నందు శిక్షణ ఇవ్వబడునని, ఇందులో బిసి 66%, ఎస్సీ 20%, ఎస్టి 14% రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక చేస్తారన్నారు. ఎంపికైన వారికి ఎన్టిఆర్ జిల్లా విజయవాడలోని గొల్లపూడి నందుగల బీసీ భవన్లో ఉచిత శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. సివిల్స్ ప్రిలిమినరీ మరియు మెయిన్స్ పరీక్షలకు దరఖాస్తు చేయు అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మార్కు లిస్టులు, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, తల్లిదండ్రుల వార్షిక ఆదాయము 1,00,000/ లోపు మాత్రమే, ఆధార్, బ్యాంకు పాస్ బుక్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరిచి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి, శ్రీ సత్య సాయి జిల్లా నందు మీ దరఖాస్తులు అందజేయాలని, మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయంలో గాని, ఫోన్ నెంబర్ 9392141545 నందు సంప్రదించగలరని తెలియజేశారు.

## కదం తొక్కిన అంగన్వాడీ వర్కర్లు

**పుట్టపర్తి(కల్చరల్), నవంబర్ 16, ప్రభాతవార్త**




కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు ప్రతినిధులు, అంగన్వాడీ వర్కర్లు

అంగన్వాడి వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని పుట్టపర్తి లోని కలెక్టరేట్ ముట్టడించారు. జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన అంగన్వాడి వర్కర్ల నినాదాలతో కలెక్టరేట్ హోరెత్తిపోయింది. వెంకటేష్, యూనియన్ అధ్యక్షురాలు బేబీ రాణి, ప్రధాన కార్యదర్శి సుబ్బరాయమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ వెంటనే జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినీ వర్కర్లకు వేసవి సెలవులు ఇవ్వాలని, ఖాళీ పోస్టుల్లో ప్రమోషన్లు కల్పించాలన్నారు. మెయిన్ వర్కర్లకు సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పాల్తూరు పోలీసుస్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పి

**విడపనకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త**



పోలీసుస్టేషన్ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పి జగదీష్

జిల్లా ఎస్పి జగదీష్ శనివారం మండలంలోని పాల్తూరు పోలీసుస్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. స్టేషన్ను పరిశీలించిన ఎస్పి పోలీసుస్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్, లాకర్ గదులను సందర్శించి పిటిషనర్లతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. పోలీసుస్టేషన్ పరిధిలోని గ్రామాల్లోని పరిస్థితిని సిఐని అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. ఇసుక, మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, నాటుసారా తయారీ, అమ్మకం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పనిచేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు, రోడ్డు షేఫ్టీ, మత్తు పదార్థాల అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. ఎస్పి వెంబడి గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్, ఉరవకొండ రూరల్ సిఐ చిన్నగౌస్, పాల్తూరు ఎస్ఐ మురారిలు వున్నారు.

## పోలీసు, ప్రజల మధ్య మైత్రి బంధం అత్యంత అవసరం

**-కబడ్డీ పోటీలను ప్రారంభించిన జిల్లా ఎస్పి జగదీష్**



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్పి జగదీష్

**విడపనకల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త**

మెరుగైన సమాజం కోసం పోలీసు, ప్రజల మధ్య మైత్రి బంధం అత్యంత అవసరమని జిల్లా ఎస్పి జగదీష్ అన్నారు. కడ్లే గౌరమ్మ జాతర పురస్కరించుకుని విడపనకల్లు మండలం పాల్తూరులో శనివారం పోలీసు-మైత్రి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను జిల్లా ఎస్పి ప్రారంభించారు. ఉరదకొండ, రాయదుర్గం నియోజకవర్గాల నుండి 20 కబడ్డీ జట్లు పాల్గొన్న ఈ పోటీలను జిల్లా ఎస్పి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఆయన స్వయంగా కబడ్డీ అని యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మేల్కోవాలి చెడు వ్యసనాలకు దూరంగా వుండి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ముఖ్యంగా గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని సన్మార్గంలో నడిచే యువతకు పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అండగా వుంటుందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి పాల్తూరు పోలీసు మైత్రి సంఘం ప్రోత్సాహక నగదు బహుమతులు అందచేయనున్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్, ఉరవకొండ రూరల్ సిఐ చిన్నగౌస్, సర్కిల్ ఎస్ఐలు మురారి, ఖాజాహుసేన్, నాగస్వామి, శివ, తదితరులు పాల్గొన్నారు.